
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

3



విశాఖపట్నం
జిల్లా వార్తలు

సోమవారం 1 డిసెంబరు 2025

ఉత్సాహంగా వైజాగ్ మారథాన్



ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ఆదివారం బీచ్‌రోడ్డులో వైజాగ్ మారథాన్ నిర్వహించారు.21కె, 10 కె, 5 కె విభాగంలో నేవీ ఉద్యోగులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

నేడు జీవీఎంసీ ఆవిర్భావ వేడుక



విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఏర్పడి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్ నిర్ణయించారు. ఈ మేరకు పాత కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ మునిసిపల్ కార్పొరేషన్‌లో అనకాపల్లి, భీమిలి మునిసిపాలిటీలను విలీనం చేసి 2005 నవంబరు 30న రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీగా అప్‌గ్రేడ్ చేసిన విషయం తెలిసిందే.

నగరంలో చిరు జల్లులు

దిత్వా తుఫాన్ ప్రభావంతో ఆదివారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కురిశాయి. రాత్రి 9 గంటల నుంచి వాతావరణంలో మార్పులు సంభవించాయి.

భయపెడుతున్న స్క్రబ్ టైఫస్

నల్లిని పోలిన కీటకం కుట్టడంతో వ్యాధి

- జ్వరం, వాంతులు, అలసట, దగ్గు వంటి లక్షణాలు
- జిల్లాలో ఇప్పటివరకు 133 కేసులు నమోదు
- జ్వరం తగ్గకపోతే పరీక్షలు తప్పనిసరి : వైద్యులు



విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి చాపకింద నీరులా వ్యాప్తి చెందుతోంది. 133 కేసులతో జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉంది. దీంతో నగరంలో వ్యాధి పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ప్రాథమిక దశలో గుర్తిస్తే వారం పదిరోజుల్లో బయటపడవచ్చు, నిర్లక్ష్యం కూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి 133 మందికి స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకింది. నల్లిని పోలిన చిన్న కీటకం కుట్టడంతో వ్యాధి సోకుతోంది. 'రికెట్సియా కుటుంబానికి చెందిన 'ఓరియంటియా సుట్సుగముషీ' అనే బాక్టీరియా వల్ల స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకుతుంది. కీటకం కుడితే శరీరంపై నల్లని దద్దుర్లు వస్తాయి. సాధారణంగా ఇళ్లల్లో మంచాలు, దివాన్లపై ఏళ్లుగా వాడే దిండ్లలో ఇటువంటి కీటకాలు చేరుతాయి. నల్లి కుట్టినట్టుగా భావిస్తుంటాం. కానీ వారం లేదా రెండు వారాల తరువాత జ్వరం వస్తుంది. పేరాసిట్‌మాల్ వేసుకుంటే తగ్గదు. మలేరియా, డెంగీ, టైఫాయిడ్ పరీక్షలు చేసినా నెగిటివ్ వస్తుంది. కానీ పది రోజులైనా జ్వరం తగ్గకపోవడం, శరీరంలో వ్యాధి లక్షణాలు తీవ్రం కావడంతో అకస్మాత్తుగా 100 నుంచి 104 డిగ్రీల జ్వరం, తలనొప్పి, వాంతులు, వళ్లు నొప్పులు, అలసట, దద్దుర్లు ఉంటాయి. కొంతమందిలో కడుపునొప్పి, దద్దుర్లు గోకితే నల్లని మచ్చలు ఏర్పడతాయి. ఆలస్యం చేస్తే వ్యాధితీవ్రత పెరిగి కిడ్నీలు,శ్వాస సంబంధ సస్యలు, మెదడు, వెన్నెముక సమస్యలు తలెత్తుతాయి.

అంటువ్యాధి కాదు

ఇది అంటు వ్యాధి కాదు. కీటకం కుట్టిన వారికే పరిమితమవుతుంది. మిగిలిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తోటలు, పొలాల్లో

... మిగతా 4వ పేజీలో

నిత్యాన్నప్రసాద పథకానికి రూ. 2 లక్షల విరాళం

సింహాచలం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి దేవస్థానం పూర్వపు కార్యనిర్వాహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి రూ. 2 లక్షలు విరాళంగా సమర్పించారు. విరాళం మొత్తాన్ని చెక్ రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావుకు ఆయన ఆదివారం అందజేశారు.













సందర్శకులతో రుషికొండ, భీమిలి బీచ్‌లు కిటకిట


పర్యాటకులతో సందడిగా కనిపిస్తున్న రుషికొండ బీచ్

సాగర్‌నగర్/భీమునిపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) :రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లు సందర్శకులతో ఆదివారం కిటకిటలాడాయి. బంగాళాఖాతంలో తుపాన్ నేపథ్యంలో వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు నగరంలోని ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చల్లని వాతావరణం, ఎగసి పడుతున్న అలలను వీక్షించి, బీచ్‌లో ఉల్లాసంగా గడిపారు. కొందరు సముద్రం స్నానాలు చేయగా, మరికొందరు ఇసుక తిన్నెల్లో ఆటలు ఆడారు. లైఫ్‌గార్డులు సముద్ర స్నానాలు చేస్తున్న వారిని ప్రమాదాలకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ కనిపించారు. కాగా సందర్శకుల తాకిడి వల్ల బీచ్ రోడ్డులో రద్దీ ఏర్పడింది. పలుచోట్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించాలి

సింహాచలం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానంతో ముడిపడిన పంచ గ్రామాల భూ సమస్యకు పరిష్కారం చూపకపోతే త్వరలో జరిగే జీవీఎంసీ ఎన్నికల్లో ఆ ప్రభావాన్ని తప్పక చూడాల్సి వస్తుందని ప్రజా రైతు సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు. ఆ సంఘం సారథ్యంలో భూ సమస్య పరిష్కారాన్ని కోరుతూ ఆదివారం సింహాచలం ప్రధాన కూడలిలో ధర్నా నిర్వహించారు. ఫ్లకార్డులు ప్రదర్శించి, రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానం తీర్పును సాకుగా చూపుతూ పాలకులు రెండున్నర దశాబ్దాలుగా సమస్యను పరిష్కరించడం లేదన్నారు. పలు ప్రభుత్వ సంస్థలకు అప్పన్న భూములను ధారాదత్తం చేశారని, నిబంధనల మేరకు రావలసిన ప్రత్యామ్నాయం దేవస్థానానికి అందలేదన్నారు. నిరుపేదలకు న్యాయం చేయడంలో పాలకులు మీనమీషాలు లెక్కిస్తున్నారన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

పద్మనాభం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాండ్రంగి పంచాయతీ కుర్రపల్లిలోని రిసార్టులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అప్పలరాజుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యా సంవత్సరంలో తనతో పాటు పదో తరగతి చదివిన సహచర విద్యార్థులతో చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



'కళలను ప్రోత్సహించాలి'

సాగర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ సంప్రదాయ కళలను ప్రోత్సహించాలని టీటీడీ స్థానిక సలహాదారు కమిటీ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్ అన్నారు. రుషికొండలోని టీటీడీ ఆలయం సాంస్కృతిక కళావేదికపై ఆదివారం సాయంత్రం నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ నృత్య దర్శకురాలు కె. లిపికారెడ్డి ఆధ్వర్యంలో అష్టోత్తర శత నృత్య సంగీతార్చనలో భాగంగా 42వ ఆధ్యాత్మిక ఉత్సవం నిర్వ హించారు. కార్యక్రమాన్ని పట్టాభిరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతికి కళాకారులు వారధులుగా నిలుస్తారన్నారు. అనంతరం ఏయూ సంగీతం, నృత్య విభాగాధిపతి, ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఆచార్య కె. సరస్వతిని ఆయన ఘనంగా సన్మానించి, గాన మంజూష బిరుదును ప్రదానం చేశారు.



తిరు నక్షత్ర పూజలకు శ్రీకారం

సింహాచలం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విశిష్టాద్వైత మత ప్రచారకులు (ఆళ్వార్లు)లలో ఒకరైన తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్ర పూజలకు అప్పన్న స్వామి దేవాలయంలో ఆదివారం సంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని, ఉభయ దేవేరులు, ఆళ్వార్లతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ అధ్యాపకులు నాలాయిర దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను అనుసంధానం చేసి, తొలి రోజు 800 పాశురాల పారాయణం పూర్తిచేశారు.



భయపెడుతున్న స్క్రబ్ టైఫస్

... 3వ పేజీ తరువాయి

పనిచేసేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లలో పాతబడిన బొంతలు, దుప్పట్లు, పరుపులు శుభ్రపరుచకోవాలి. ఎప్పటికప్పుడు ఎండలో పెట్టాలి. జ్వరం తగ్గకపోయినా, శరీరంపై నల్లని మచ్చలు వచ్చినా స్క్రబ్ టైఫస్ ఎలీషా పరీక్ష చేయించుకోవాలి. వ్యాధి సోకిన వారికి యాంటీ బయోటిక్స్ ఇస్తారు. చికిత్స ప్రారంభించిన ఐదు నుంచి వారం రోజుల్లో తగ్గుతుంది. మాత్రలు ఇచ్చిన రెండురోజుల్లోనే తీవ్రత తగ్గుతుంది. మొత్తం కోర్సును తీసుకోవాల్సి ఉంటుంది.


అప్రమత్తత అవసరం

స్క్రబ్ టైఫస్ ప్రాణాంతకం కాదు. నిర్లక్ష్యం చేయకూడదు. జ్వరం తగ్గకపోయినా, ఒక్కోసారి 104 డిగ్రీల జ్వరం, ఒంటిపై నల్లని మచ్చలు, అలసట వస్తే వెంటనే స్క్రబ్ టైఫస్ ఎలీషా పరీక్ష నిర్వహించాలి. వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి. అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యంచేస్తే శ్వాసకోశ వ్యాధి, కిడ్నీ ఫెయిల్ కావడం, లివర్ ఫంక్షన్, కొన్ని అవయవాలు దెబ్బతింటాయి. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని, చికిత్స తీసుకోవాలి.

– డాక్టర్ కె.రాంబాబు, డైరెక్టర్, విమ్స్











ఘనంగా హిందూ సమ్మేళనం

తగరపువలస, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) :స్థానిక బంతాట మైదానంలో విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. పలు మండలాల నుంచి రెండు వేల మంది హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రముఖ్ తమ్మిన నరసింగరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు వృత్తుల కళాకారులను ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ మధుకర్‌జీ, ప్రవచనకర్త రామకృష్ణానంద సన్మానించారు. తొలుత 50 మంది మహిళలు బృందంగా నృత్యాలు, కోలాటం ప్రదర్శించారు.



ఆన్‌లైన్‌లో అప్పన్న సేవలు

సింహాచలం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానంలో జరిగే అన్ని రకాల సేవలు ఇకపై ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని ఈఓ ఎన్. సుజాత తెలిపారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దేవస్థానం పరిధిలో వసతుల సమాచారం, దర్శన వేళలు, ఆర్జిత సేవల వివరాలు, టికెట్ల లభ్యత, బుకింగ్, ప్రసాదాల టోకెన్ల విక్రయాలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచారు. దీని వల్ల భక్తులకు సమయం ఆదా కావడంతో పాటు కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ సాధ్యపడనుంది. దర్శనాల టికెట్లను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక మార్గం ద్వారా ప్రవేశం కల్పించనున్నారు. ఆన్‌లైన్ టికెట్లను www.aptempls.ap.gov.in. అనే వెబ్‌సైట్ ద్వారా లేదా'మన మిత్ర' వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా బుక్ చేసుకోవచ్చు. అలాగే ఆర్జిత సేవలు, అన్న ప్రసాద విరాళాలు, శాశ్వత పూజలు, గోసంరక్షణ, తదితర పథకాలకు విరాళలను క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు యూపీఐ ద్వారా కూడా చెల్లించవచ్చు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

భీమునిపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో చేసిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. సురేఖ అన్నారు. కళాశాలలో టైమ్ స్కేల్ సబార్డినేట్ ఎంప్లాయిస్‌గా 40 ఏళ్ల పని చేసి ఆదివారం పదవీ విరమణ చేసిన మార్గాన గోవిందరాజులు దంపతులను ఆమె ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విష్ణుమూర్తి, పూర్వపు అధ్యాపకులు, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

భీమునిపట్నం :రాజస్థాన్‌లోని మౌంట్ అబూ ప్రధాన సేవా పీఠాన్ని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరి దంపతులు ఆదివారం సందర్శించారు. పీఠం ముఖ్యులు మృత్యుంజయ్ బాయ్, సుదేశ్ దీదీలను కలిసి ఆధ్యాత్మికత అంశాలపై చర్చించారు.

ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష

తగరపువలస, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆదివారం ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్ష నిర్వహించారు. ఫ్రెండ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షకు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇస్తాంపేట ఉపాధ్యాయులు డీఎస్ మూర్తి, రేఖ అప్పారావు, జీవీ అప్పారావు, జి. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పార్కా..! దోబీఘాటా!!

» నాలుగు లేన్ల రహదారి పార్కులో నిర్వహణ లోపం



పార్కు లోపల ఆరవేసిన దుస్తులు, సమీపంలో బట్టలు ఉతుకుతున్న దృశ్యం

అక్కయ్యపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పార్కు చాకిరేవులా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో పార్కును కొందరు దోబీ ఘాట్‌లా వాడుతున్నారని, దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని పార్కుకు వచ్చే వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా.. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తున్న వాకర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పార్కులో ప్రతి రోజూ రజకులు బట్టలు ఉతికి ఆరేస్తున్నారు. దీనివల్ల వాకర్లు వాకింగ్ చేయలేక అనేక అవస్థలు పడుతున్నారు. వాకింగ్ ట్రాక్‌పైనే బట్టలు ఉతకడంతో పాటు పార్కులోనే తాళ్ళు కట్టి దుస్తులు ఆరేస్తున్నారు. వాటిని తప్పించుకొని వాకింగ్ చేయడం ఎంతో ఇబ్బందిగా ఉంటోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి ఈ పార్కును కేవలం తాము వినియోగించేలా తగు చర్యలు తీసుకోవాలని వాకర్లు కోరుతున్నారు.

5 నుంచి జాతీయ రోలర్ స్కేటింగ్ టోర్నీ

» ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హరేంధిరప్రసాద్



జాతీయ రోలర్ స్కేటింగ్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ హరింధర ప్రసాద్, పాల్గొన్న డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో డిసెంబరు 5 నుంచి జరగనున్న 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ టోర్నీ జరగనుంది. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పరిశీలించారు. ఆదివారం వుడా పార్కులోని స్కేటింగ్ రింక్‌ల ఎరీనాలో పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి భగీరథ్‌లో పలు అంశాలపై చర్చించారు. టోర్నీకి సంబంధించి వుడా పార్కు రింక్‌లలో స్పీడ్, రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ, స్కేట్ బోర్డు, ఫ్రీ స్టైల్, ఇన్‌లైన్ ఫ్రీ స్టైల్, స్కూటర్ ఈవెంట్లు జరుగుతాయని, అలాగే శివాజీ పార్కు రింక్‌లో ఆర్టిస్టిక్స్, బోయపాలెంలో స్పీడ్ రోడ్డు రేస్, కైలాసగిరిలో డౌన్ హిల్స్ ఈవెంట్లలో పోటీలుంటాయని కలెక్టర్‌కు భగీరథ్ వివరించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొత్స, పక్కన ఎమ్మెల్సీ రవిబాబు

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం

శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బీచ్‌రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ ఆరంభంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులుపడ్డారని, తర్వాత ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడి తగ్గిపోయిందన్నారు. ఇప్పుడు పండిన పంటను విక్రయించే వీలు, గిట్టుబాటుధర లేక విలవిల్లాడుతున్నారన్నారు. వైసీపీ హయాంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి గిట్టుబాటుధర కల్పిస్తే, కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. మొక్కజొన్న, చెరకు అధికంగా పండే ఉత్తరాంధ్రలో గిట్టుబాటు ధర తగ్గించారని విమర్శించారు. దీనిపై ప్రశ్నిస్తే రాజకీయం చేస్తున్నారని ఎదురుదాడి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబుకు భూములను ప్రైవేటుకు కేటాయించి ఎంతరాబట్టుకోవాలనే ధ్యాసేనని, వ్యవసాయశాఖ మంత్రి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్‌ఎస్టేట్ సంస్థలకు భూములు కట్టబెడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితులను పరిశీలిస్తున్నామని, త్వరలో కేజీహెచ్‌కు వెళతామన్నారు. గుడ్‌గవర్నెన్స్ అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని, ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా లంచం ఇవ్వనిదే పనిజరగడంలేదన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు 2019 వరకు భూసేకరణ కూడా చేయలేదని, వైసీపీ పనులు ప్రారంభించిందన్నారు. గూగుల్‌డేటా సెంటర్‌ను విజయవాడలో ఎందుకు ఏర్పాటుచేయలేదని బొత్స ప్రశ్నించారు. లూలూ పనికిమాలినసంస్థ అని పేర్కొన్న బొత్స..ఆ సంస్థకు ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు, కేటాయించిన భూమి విలువ ఎంత? వారి పెట్టుబడి ఎంత? చెప్పాలని డిమాండ్ చేశారు. తాము ఇనార్బిట్‌మాల్‌కు ఎంత రాయితీలు ఇచ్చామో... పెట్టుబడి ఎంతో పోల్చుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలలను పీపీపీకి ఇవ్వడంపై ప్రజల్లో ఏస్థాయి వ్యతిరేకత ఉందో కోటిసంతకాల సేకరణలో తెలుస్తుందన్నారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల అభిప్రాయం కొన్నాళ్లు ఆగితే చెబుతారని బొత్స అన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీకి ప్రతిపక్షనాయకుడిని ఆహ్వానించకపోవడం దారుణమన్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకేరాజు, ఎమ్మెల్సీ రవిబాబు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం



ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నకుమార్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కంచరపాలెం,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఐదు దశాబ్దాల క్రితం (1975-1979) చదువుకున్న అన్నీ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. విద్యార్థులంతా కళాశాలలో తాము చదువుకున్న తరగతి గదులు, వసతి గృహాలు, ల్యాబ్‌లు, లైబ్రరీలను సందర్శించి అలనాటి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీరంతా గతంలో కళాశాలకు అవసరమైన సెమినార్ హాల్‌లు నిర్మాణం చేశారు. ప్రస్తుతం సమావేశాలు, వేడుకలు నిర్వహించుకోవడానికి ఓపెన్ డయాస్‌ను నిర్మించి కళాశాలకు అందజేశారు.దేశవిదేశాల్లో స్థిరపడిన సుమారు 80 మంది విద్యార్థులు హాజరై తమ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం కో-ఆర్డినేటర్ కేఎస్ఎస్ ప్రకాశరావు విద్యార్థులను సమన్వయం చేస్తూ విద్య నేర్చుకున్న కళాశాల గొప్పతనాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నకుమార్‌ను పూర్వ విద్యార్థులంతా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్వీ రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెందుర్తి రైల్వే స్టేషన్‌లో డీఆర్‌ఎం ఆకస్మిక తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్‌ఎం లలిత్ బోహ్రా

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తి రైల్వే స్టేషన్‌లో డీఆర్‌ఎం లలిత్ బోహ్రా ఆదివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్లాట్‌ఫామ్‌లు, టికెట్ బుకింగ్ కార్యాలయం, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలలో పర్యటించి ప్రయాణికుల మౌలిక సదుపాయాల నిర్వహణతోపాటు భద్రత, పరిశుభ్రతకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన సమస్యలపై సమీక్షించారు. అలాగే స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి లోపాలు, సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

వైసీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

అక్కయ్యపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు సూచనలు మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బాణాల తురుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాసనగర్‌లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వైసీపీ 44 వార్డు అధ్యక్షుడు హబీబ్, నేతలు బ్యాంకు శివ, మహదాన్యం గోపి, బాద శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యలో పాఠ్యాంశంగా రాజ్యాంగాన్ని చేర్చాలి : కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ శీలం, పాల్గొన్న సొసైటీ ప్రధాన కార్యదర్శి జేవీ ప్రభాకర్ తదితరులు

సీతమ్మధార, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక విద్యలోనే పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం అన్నారు. పాఠశాల స్థాయిలో రాజ్యాంగం ఒక పాఠంగా చేర్చాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు జేడీ శీలం తెలిపారు. రామాటాకీస్ రోడ్డులో గల అంబేడ్కర్ భవన్‌లో అంబేడ్కర్ మెమోరియాల్ సొసైటీ ఆధ్వర్యంలో 'భారత దేశ రాజకాయాలు-రాజ్యాంగ నైతికత, అంబేడ్కర్ ఆలోచనలు' అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన జేడీ శీలం మాట్లాడుతూ యువత ప్రధానంగా రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని దేశంలో జరుగుతున్న పరిణామాల పట్ల వాస్తవాలను గ్రహించాలన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్, బీజేపీలు ఈ రాజ్యాంగం మతానికి వ్యతిరేకమైనది అనే దురభిప్రాయాన్ని కలిగిస్తూ అబద్దాలు ప్రచారం చేస్తున్నాయంటూ ఆరోపించారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

కేఎన్ఆర్ సంస్థ సేవలు అభినందనీయం

- మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అల్లిపురం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 32వ వార్డు పరిధిలోని నేరెళ్ల కోనేరు వద్ద కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో పది వేల మంది పేదలకు దుస్తులు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు ఆదివారం పంపిణీ చేశారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై పేదలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ నాగరాజు కేఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా పేదలను ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కందుల బద్రీనాథ్, కేదార్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

'సిరివెన్నెల' మానవీయ దార్శనికుడు



సమావేశంలో పాల్గొన్న అతిథులు, నిర్వాహకులు

సీతంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి గొప్ప మానవీయ దార్శనికుడని సినీ గేయ రచయిత, సిత్తరాల సిరపడు ఫేమ్ బల్లా విజయ్‌కుమార్ అన్నారు. ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణ విద్యా మందిర్‌లో విశాఖ సాహితీ, కళా వేదిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సీతారామశాస్త్రి నాలుగో వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర్కంతో కూడిన తాత్వికత సిరివెన్నెల సొంతమని, ఆయన రాసిన ప్రతి పాటలోనూ మానవీయ కోణం ఉంటుందన్నారు. సిరివెన్నెల గురువు వై. సత్యారావు మాస్టార్ మాట్లాడుతూ సీతారామశాస్త్రి చిన్నతనం నుంచే మహా జ్ఞానం కలవాడని, ఏ విషయాన్ని అయినా ఒక్కసారి విన్నా, చదివినా వెంటనే గ్రహించేసేవాడని చెప్పారు. విశాఖ సాహితీ సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిరివెన్నెల సోదరుడు వెంకటరమాశాస్త్రి, కళా వేదిక అధ్యక్షుడు నండూరి రామకృష్ణ, ఆర్ఎస్ఎస్ మహా నగర సంఘం చాలాక్ వీవీ నారాయణరావు, విశాఖ సాహితీ కార్యదర్శి శంకర్ నీలు భాగవతుల, కళావేదిక కార్యదర్శి డాక్టర్ బి.రజనీ,, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర కళాకారుల చిత్రమే

'ఎవడి సినిమాకి వాడే హీరో'



చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పైడా కృష్ణప్రసాద్

డాబాగార్డెన్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర కళాకారులు ప్రధానంగా నటించిన చిత్రం 'ఎవడి సినిమాకి వాడే హీరో' అని ఆ చిత్ర దర్శకుడు పీపీ భాస్కరరావు అన్నారు. ఆదివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ చిత్రం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కళాకారులకు ఈ చిత్రంలో పూర్తిగా అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. దర్శకుడు దుగ్గివలస దివాకర్ మాట్లాడుతూ కళాకారులంతా చిత్రంలో బాగా నటించారని, గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. సామాజికవేత్త సన్ మూర్తి మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు విశాఖ అన్నారు. చిత్ర దర్శకుడు పీపీ భాస్కరరావు మాట్లాడుతూ విశాఖ రత్న క్రియేషన్స్ పతాకంపై పడాల నాగమణి నిర్మించిన ఈ సినిమాను డిసెంబరు 13న విడుదల చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నటీ నటులు మల్లికా, జానీ మాస్టర్, బుజ్జి, వీరేశ్, సత్యావాడ శ్రీకాంత్, సనార వంశీ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆధ్యాత్మిక ప్రసంగం



ప్రసంగిస్తున్న డాక్టర్ వెంకటిరామనరసింహం

సీతంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రసంగం ప్రేక్షకులను అలరించింది. ఆధ్యాత్మికవేత్త, వైద్య నిపుణులు డాక్టర్ వెంకటి రామ నరసింహం ఆత్మ పరమాత్మ అంశంపై ప్రసంగించారు. అనంతరం గాన విద్వాంసురాలు శారదా సుబ్రహ్మణ్యంను నిర్వాహకులు ఘనంగా సత్కరించించారు. కార్యక్రమంలో విశాఖ రసజ్ఞ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డా.గండికోట రఘురామారావు, జీవీఆర్ఎం గోపాల్, డా. శివశంకర్, హరేకృష్ణ ఉద్యమ సెగ అధ్యక్షుడుడా.నిష్కన్చన భక్తదాసపాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర...

శ్రీనివాసానగర్‌లో వైసీపీ రచ్చబండ

అక్కయ్యపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు సూచనల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బానాల తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాసానగర్‌లో ఆదివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణతో పాటు స్థానికుల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో 44వ వార్డు వైసీపీ అధ్యక్షుడు హబీబ్, బ్యాంకు శివ, గోపీ, బాద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అప్పన్న సేవలు

సింహాచలం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానంలో జరిగే అన్ని రకాల సేవలు ఇకపై ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని ఈఓ ఎన్. సుజాత తెలిపారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దేవస్థానం పరిధిలో వసతుల సమాచారం, దర్శన వేళలు, ఆర్జిత సేవల వివరాలు, టికెట్ల లభ్యత, బుకింగ్, ప్రసాదాల టోకెన్ల విక్రయాలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచారు. దీనివల్ల భక్తులకు సమయం ఆదా కావడంతో పాటు కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ సాధ్యపడనుంది. దర్శనాల టికెట్లను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక మార్గం ద్వారా ప్రవేశం కల్పించనున్నారు. ఆన్‌లైన్ టికెట్లను www.aptempls.ap.gov.in. అనే వెబ్‌సైట్ ద్వారా లేదా 'మన మిత్ర' వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా పొందవచ్చు. అలాగే ఆర్జిత సేవలు, అన్నప్రసాద విరాళాలు, శాశ్వత పూజలు, గో సంరక్షణ, తదితర పథకాలకు విరాళాలను క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు యూపీఐ ద్వారా కూడా చెల్లించవచ్చు.

కనక మహాలక్ష్మి దేవాలయం సేవలు కూడా..

మహారాణిపేట : వన్‌టౌన్‌లో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా దర్శనాలు, అభిషేకాలు, ప్రసాదాలు, తదితర సేవలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. ముఖ్యంగా మార్గశిర మాసోత్సవాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ఈ ఏర్పాట్లు చేశామన్నారు. దర్శనాలు, అభిషేకాలు, ఇతర అన్ని రకాల సేవలు ఆన్‌లైన్ ద్వారా లభిస్తాయని చెప్పారు.

భయ పెడుతున్న స్క్రబ్ టైఫస్

... 3వ పేజీ తరువాయి

పనిచేసేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లలో పాతబడిన బొంతలు, దుప్పట్లు, పరుపులు శుభ్రపరుచకోవాలి. ఎప్పటికప్పుడు ఎండలో పెట్టాలి. జ్వరం తగ్గకపోయినా, శరీరంపై నల్లని మచ్చలు వచ్చినా స్క్రబ్ టైఫస్ ఎలీషా పరీక్ష చేయించుకోవాలి. వ్యాధి సోకిన వారికి యాంటీ బయోటిక్స్ ఇస్తారు. చికిత్స ప్రారంభించిన ఐదు నుంచి వారం రోజుల్లో తగ్గుతుంది. మాత్రలు ఇచ్చిన రెండురోజుల్లోనే తీవ్రత తగ్గుతుంది. మొత్తం కోర్సును తీసుకోవాల్సి ఉంటుంది.

అప్రమత్తత అవసరం



స్క్రబ్ టైఫస్ ప్రాణాంత కంకాదు. నిర్లక్ష్యం చేయకూడదు. జ్వరం తగ్గకపోయినా, ఒక్కోసారి 104 డిగ్రీల జ్వరం, ఒంటిపై నల్లని మచ్చలు, అలసట వస్తే వెంటనే స్క్రబ్ టైఫస్ ఎలీషా పరీక్ష నిర్వహించాలి. వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి. అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యంచేస్తే శ్వాసకోశ వ్యాధి, కిడ్నీ ఫెయిల్ కావడం, లివర్ ఫంక్షన్, కొన్ని అవయవాలు దెబ్బతింటాయి. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని, చికిత్స తీసుకోవాలి.

- డాక్టర్ కె.రాంబాబు, డైరెక్టర్, విమ్స్

ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

» బాలుర విభాగంలో విశాఖ జట్టుకు ప్రథమ స్థానం

» బాలికల విభాగంలో ద్వితీయ స్థానం



ప్రథమ స్థానంలో నిలిచిన విశాఖ బాలుర జట్టుతో డీఈవో అప్పారావునాయుడు

లంకెలపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్- 14 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీలు రసవత్తరంగా సాగాయి. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి బాలుర, బాలికల విభాగంలో 26 జట్లు పాల్గొన్నాయి. లీగ్ దశ నుంచి 8 జట్లు చొప్పున ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. ఉత్కంఠభరితంగా సాగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో నాలుగు జట్లు చొప్పున సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించి ఫైనల్స్‌లో తలపడ్డాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం, చిత్తూరు జిల్లా జట్ల మధ్య హోరాహోరీగా సాగిన పోరులో విశాఖపట్నం జట్టు విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో చిత్తూరు నిలిచింది. గుంటూరు జిల్లా జట్టుకు తృతీయ స్థానం దక్కింది. అలాగే బాలికల విభాగంలో ఫైనల్స్‌కు చేరిన చిత్తూరు, విశాఖ పట్నం జట్ల మధ్య జరిగిన పోటీలో చిత్తూరు జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, విశాఖపట్నం జట్టుకు ద్వితీయ స్థానం దక్కింది. తృతీయ స్థానంలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, మొల్లి ముత్యాలనాయుడు, డిప్యూటీ డీఈవో ఎం.అప్పారావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కేఎం నాయుడు, హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి ఎంవీ నాగేశ్వరరావు, పీడీలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు

ఆటోనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 70 వార్డు శ్రీనివాస నగర్ రోడ్ నెంబరు 7లో విద్యుత్ షాక్‌కు గురై బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ఆకాశ్‌కుమార్ (12)అనే బాలుడు గాలిపటం ఎగుర వేస్తుండగా హైటెన్షన్ వైరుకు గాలిపటం చిక్కుకుంది. దానిని తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. తీవ్రంగా కాలిపోయిన బాలుడికి దుప్పటి చుట్టి, చుట్టుపక్కల వారి సహాయంతో గాజువాకలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేసిన తరువాత ఉన్నత వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు.ఈ ఘటనతో చుట్టు పక్కన ఇళ్లలో ఉన్న ఫ్రిజ్‌లు, టీవీలు, ఏసీలు, ఫ్యాన్లు, విద్యుత్ మీటర్లు తదితర సామగ్రి కాలిపోయాయి. పెద్ద శబ్దం వచ్చి పొగ వ్యాపించడంతో ఇళ్లల్లో ఉన్న వారందరూ బయటకు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న ఏడీఈ అవబాల పార్థసారథి, ఏఈ జ్యోతి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనంతరం మరమ్మతులు చేపట్టారు. పూర్తిస్థాయి నష్టం అధికారులు తేల్చాల్సి ఉంది.

రుషికొండ, భీమిలి బీచ్‌లు కిటకిట



పర్యాటకులతో సందడిగా కనిపిస్తున్న రుషికొండ బీచ్

సాగర్‌నగర్/భీమునిపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లు సందర్శకులతో ఆదివారం కిటకిటలాడాయి. బంగాళాఖాతంలో తుఫాన్ నేపథ్యంలో వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు నగరంలోని ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చల్లని వాతావరణం, ఎగసి పడుతున్న అలలను వీక్షించి, బీచ్‌లో ఉల్లాసంగా గడిపారు. కొందరు సముద్రం స్నానాలు చేయగా, మరికొందరు ఇసుక తిన్నెల్లో ఆటలు ఆడారు. లైఫ్‌గార్డులు సముద్ర స్నానాలు చేస్తున్న వారిని ప్రమాదాలకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ కనిపించారు. కాగా సందర్శకుల తాకిడి వల్ల బీచ్ రోడ్డులో రద్దీ ఏర్పడింది. పలు చోట్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

ఉత్సాహంగా వైజాగ్ మారథాన్

- ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ నిర్వహణ
- పాల్గొన్న నేవీ ఉద్యోగులు, యువతీయువకులు
- విజేతలకు బహుమతుల ప్రదానం



కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, నిర్వాహక ప్రతినిధులు

బీచ్‌రోడ్డు, నవంబర్ 30, (ఆంధ్రజ్యోతి) : విశాఖ సముద్ర తీరంలో ఆదివారం వైజాగ్ మార థాన్ ఉత్సాహంగా సాగింది. ఈ మారథాన్‌లో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు, నేవీ ఉద్యోగులు పాల్గొన్నారు. పార్కు హోటల్ కూడలి నుంచి సుమారు రుషికొండ వరకు ఈ రన్‌ను నిర్వహిం చారు. 22 కె రన్, 10 కె, 5 కె విభాగాల్లో ఈ మార థాన్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడికి దూరమై... మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం సొంతం అవుతా యన్నారు. నిత్యం విధి నిర్వహ ణలో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులంతా ఆసక్తి ఉన్న క్రీడాంశంలో సాధన చేయాలని సూచించారు. వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిశోర్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లతో విధిని ర్వహణలో అన్‌ఫిట్... తద్వారా ఆర్థిక, సామాజిక స్థితి గతులు అనూహ్యమైన మార్పు అధిగమించేందుకు వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. అనం తరం చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఆటపాట లతో అలరించారు. ప్రతిభ కనబరచి న వారికి నిర్వాహకులు అవార్డులు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


యువత ఉత్సాహం



మారథాన్‌లో నేవీ ఉద్యోగులు, నగర యువత కోలాహలం

అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రొఫెసర్ పల్లవి

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఏయూ అంతర్ కళాశాలల పురుషుల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఏయూ గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ వుమన్ స్టడీస్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎ.పల్లవి ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటా నియామకాలకు సంబంధించి ప్రభుత్వం కల్పించిన మూడు శాతం రిజర్వేషన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుల్లయ్య కాలేజీ పిజికల్ డైరక్టర్ డాక్టర్ బీఆర్‌ఎస్.లక్ష్మణరెడ్డి, ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పి.కిషోర్, డాక్టర్ ఎస్.గోపీకృష్ణ, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు జరిగిన మ్యాచ్‌ల్లో ఏయూ కాలేజీ ఆర్ట్స్ 1-0 గోల్‌తో గాయత్రి కళాశాలపై, బుల్లయ్య కాలేజీ 3-2 స్కోరుతో ఏసీటీ కళాశాలపై, ఏయూ ఆర్ట్స్ కళాశాల 4-2 గోల్స్‌తో ఏయూ ఇంజనీరింగ్ కళాశాలపై గెలుపొందాయి. సోమవారం జరగనున్న ఫైనల్స్‌లో బుల్లయ్య కళాశాల, ఏయూ ఆర్ట్స్ కళాశాల తలపడనున్నాయి.

నడిరోడ్డుపై మృతశిశువు

ఎంవీపీ కాలనీ/ మద్దిలపాలెం నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ స్టేషన్ పరిధిలో ఓ శిశు మృతదేహం కనిపించడంతో అందరూ భయాందోళనలకు గురయ్యారు. శివాజీపార్కు ఎదురుగా పోలమాంబ ఆలయం సమీపంలోని వీధిలో రహదారి పక్కన భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఆదివారం ఉదయం శిశువు మృతదేహం కనిపించింది. అప్పుడే పుట్టిన పసికందును ఎవరైనా పడేశారా, కుక్కలు ఈడ్చుకొచ్చాయో తెలియక భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. ఘటనా స్థలానికి స్థానిక కార్పొరేటర్ మూర్తి యాదవ్, ఎంవీపీ పోలీసుస్టేషన్ సీఐ ప్రసాద్ చేరుకొని పరిశీలించారు. పిండం అపరిపక్వదశలో ఉందని, ఇంట్లో ఎవరికైనా అబార్షన్ వంటివి జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. రాత్రి సమయంలో పడేసి ఉండవచ్చని సీఐ తెలిపారు. పిండాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

సినిమా గైడ్

- ఆంధ్రా కింగ్ తాలూకా : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- ప్రేమంటే : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- 12ఎ రైల్వే కాలనీ : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ),
- రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు : జగదాంబ
- శిసు / రాజు వెడ్స్ రాంబాయి : శారదా
- పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ : రమాదేవి
- ది గర్ల్ ఫ్రండ్ : శ్రీకన్య కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

4 నుంచి ప్రకృతి పంటల మేళా

ఎంవీపీ కాలనీ/ మద్దిలపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో డిసెంబరు 4 నుంచి 7వ తేదీ వరకూ ప్రకృతి పంటల మేళా నిర్వహించనున్నట్టు భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి తెలిపారు. నగరంలోని శివాజీపార్కులో మిద్దె తోటల ప్రకృతి రైతుల వనమాలి, సిటీజీ గ్రూప్‌ల నిర్వాహకుల ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. ఇందులో ఆర్గానిక్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధంగా పండే వాటిని భుజించాలని కోరారు. కార్యక్రమంలో గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అట్ల సుబ్రహ్మణ్య వర్మ, ప్రకృతి రైతు రిషీ, గ్రీన్ క్లైమెట్, వనమాలి, సీటీజి, వైజాగ్ గార్డెనర్స్ సొసైటీ ప్రతినిధులు, అరవల అరుణ, మళ్ల సరిత, నాదెళ్ల జ్యోతి, జేవీ రత్నం, సభ్యులు పాల్గొన్నారు.


వన భోజన కార్యక్రమంలో పంటల మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

15వ వార్డులో వైద్య శిబిరం


రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వెంకోజీపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 15వ వార్డు దుర్గానగర్ కొండవాలు ప్రాంతంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఇతర వార్డు నాయకులు, జేడీఎస్ హాస్పిటల్ (ఏఎంజీ) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక వైద్యులతో బీపీ, షుగర్, కంటి, ఇతర వైద్య పరీక్షలతో పాటు దంత పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు రాయితీ కల్పిస్తూ కార్డులను ఇచ్చారు.

కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బుగత సత్యనారాయణ, 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, బోర ధనరెడ్డి, టీడీపీ 15వ వార్డు ఉపాధ్యక్షులు బోను సూరిబాబు, యువత అధ్యక్షులు బుగత జ్ఞానసాయిదీప్, నేతలు కె. మహేష్, తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆర్.నారాయణ, నేతలు పెంటకోట ప్రకాష్, రాము, గౌరీ శంకర్, కర్రి రవి, సన్యాసమ్మ, కౌసల్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

జూలో వనభోజనాల సందడి

- తరలివచ్చిన 33 వేల మంది సందర్శకులు
- సమకూరిన రూ.6.78 లక్షల ఆదాయం


చిరుత పులి మోటు వద్ద భారీగా ఉన్న సందర్శకులు

ఆరిలోవ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం ముగిసినప్పటికీ ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో వన సమారాధనలు సందడి తగ్గలేదు. ఆదివారం అధిక శాతం మంది జూను సందర్శించి వన సమారాధనలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కుల, యువజన, కాలనీ సంఘాలు బృందాలుగా రావడంతో జూ సందడిగా కనిపించింది. ఆదివారం జూకు 33 వేల మందికి పైగా సందర్శకులు వచ్చినట్టు జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. వీరి నుంచి రూ.6.78 లక్షల ఆదాయం సమకూరినట్టు ఆమె తెలిపారు.

కుటుంబ సమేతంగా జూకు తరలివచ్చిన సందర్శకులు వివిధ జంతువులు, పక్షుల మోటుల వద్ద ఫోటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. జూలోని వివిధ ప్రాంతాల్లో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. భారీ మర్రిచెట్టు ఊడలను ఊగుతూ ఆనందంగా గడిపారు.

మధ్యాహ్నం అందరూ కూర్చొని భోజనాలు చేస్తూ సందడిగా, ఆనందంగా గడిపారు. ముఖ్యంగా చిన్నపిల్లల సందడి ఎక్కువగా గడిపారు. వీరి ఆటపాటలతో జూ సందడిగా మారిపోయింది. జూలో ఉన్న క్యాంటిన్‌లో అన్ని రకాల తినుబండారాలు అందుబాటులో ఉండడంతో పిల్లలు అక్కడ చేరి సందడిగా గడిపారు. క్యాంటిన్‌లో తినుబండారాల ధరలు అందుబాటులో ఉండడంపై సందర్శకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 45, వంకాయలు (తెలుపు) 44, వంకాయలు (నలుపు) 64, బెండకాయలు 52, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 48, బీరకాయలు 44, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 32, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 46, ముల్లంగి 30ఊరి, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 56, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 50, కీరదోస 22, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద 50, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 54, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 70, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 20, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	615
విజయనగరం	619
శ్రీకాకుళం	619

చికెన్ ధరలు బ్యాగ్	
రైతు ధర	108
లైవ్ ధర	128
విత్ స్కిన్	226
స్కిన్‌లెస్	236

నగరంలో చిరు జల్లులు


ఆర్ అండ్ బీ కూడలిలో కురుస్తున్న వర్షం

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్ ప్రభావంతో ఆదివారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కురిశాయి. సాయంత్రమయ్యే సరికి ఆకాశం మేఘావృతం కావడంతో చలి ప్రభావం తగ్గింది. రాత్రి 9 గంటల నుంచి చినుకులు ప్రారంభమయ్యాయి. ఆర్‌అండ్‌బి కూడలి, తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది.

180 మందికి వైద్య పరీక్షలు

ఆరిలోవ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 11వ వార్డులో ఆదివారం ఉదయం టీడీపీ నేత కాకి గంగరాజు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 180 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 11వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి రాగతి అచ్యుత రావు, 11 వ వార్డు టీడీపీ అధ్యక్షుడు ముగడ రాజారావు, మూది అప్పారావు, కృష్ణం రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి

సందర్శకులతో కిటకిటలాడిన బీచ్


ఆర్కే బీచ్‌లో సందర్శకుల తాకిడి

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్కే బీచ్ పరిసరప్రాంతాలు ఆదివారం సందర్శకులతో కిటకిటలాడాయి. కార్తీకమాసం ముగిసినప్పటికీ పిక్నిక్‌లు కొనసాగుతుండడంతో నగరంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి సందర్శకులు భారీగా బీచ్‌కు తరలివచ్చారు. అనేక పాఠశాలలు కూడా పిక్నిక్‌పేరుతో విద్యార్థులను ఆర్కేబీచ్‌కు తీసుకువచ్చాయి. దీంతో ఆర్కేబీచ్, కురుసుర మ్యూజియం, టీయూ142 మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కు వంటి ప్రాంతాలు సందర్శకులతో రద్దీగా కనిపించాయి.సముద్రం అలలు బీచ్‌రోడ్డుని ఆనుకుని ఉన్నపార్కులు, పార్కింగ్‌స్థలాల రక్షణగోడలను తాకాయి. ముందుకువచ్చిన సముద్రాన్ని చూసేందుకు సందర్శకులు ఉత్సాహం చూపడంతో లైఫ్‌గార్డులు, పోలీసులు వారిని ఒడ్డుకు పంపించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

ఏయూలో సదస్సు ప్రారంభం

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దేశంలో ఎన్నో సామాజిక సమస్యలు ఉన్నాయని అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వాటిని ఎదుర్కోవాలని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ అడ్డాడ నరసింహారావు అన్నారు.

ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆధ్వంలో 'ఎన్‌హేన్సింగ్ కాంపిటెన్సీస్ అండ్ ప్రొఫెషనల్ స్కిల్స్ ఫర్ సోషల్ వర్క్ స్టూడెంట్స్ ఇన్ ద డిజిటల్ ఎరా' అంశంపై నిర్వహించనున్న రెండు రోజుల సదస్సును ఆదివారం ఆయన ప్రారంభించారు.

సింహాచలం వరకు డబుల్ డెక్కర్!

- ట్రయల్‌రన్ వేసిన అధికారులు
- ఆక్యుపెన్సీ పెంచడమే ధ్యేయం


బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

సాగర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పర్యాటకాభివృద్ధిసంస్థ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎలక్ట్రిక్ డబుల్‌డెక్కర్ బస్సు ఆదాయం పెం చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆదివారం ఆర్కేబీచ్ నుంచి విశాఖవేలి రోడ్డు పైనుంచి జాతీయరహదారి చేరుకుని, హనుమంతువాక మీదుగా సింహాచలం వరకు ట్రయల్ రన్ వేశారు. దీనివల్ల ఆక్యుపెన్సీ రేటు పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ బస్సు ఆర్కేబీచ్ నుంచి బీచ్ రోడ్డులో పలు పర్యాటక ప్రాంతాలను కవర్ చేస్తూ తొట్లకొండవరకు నడుస్తోంది. దీనివల్ల తగినంత ఆదాయం సమకూరడం లేదు. దీంతో బస్సును సింహాచలం వరకు పొడిగిస్తే ఆక్యుపెన్సీ పెరిగి, ఆదాయం లభించడమే కాకుండా పర్యాటకులు మరింతగా ఆకర్షితులవుతారనే ఆలోచనలో అధికారులు ఉన్నట్టు సమాచారం.

పార్కా..! దోబీఘాటా!!

» నాలుగు లేన్ల రహదారి పార్కులో నిర్వహణ లోపం



పార్కు లోపల ఆరవేసిన దుస్తులు, సమీపంలో బట్టలు ఉతుకుతున్న దృశ్యం

అక్కయ్యపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పార్కు చాకిరేవులా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో పార్కును కొందరు దోబీ ఘాట్‌లా వాడుతున్నారని, దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని పార్కుకు వచ్చే వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా.. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తున్న వాకర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పార్కులో ప్రతి రోజూ రజకులు బట్టలు ఉతికి ఆరేస్తున్నారు. దీనివల్ల వాకర్లు వాకింగ్ చేయలేక అనేక అవస్థలు పడుతున్నారు. వాకింగ్ ట్రాక్‌పైనే బట్టలు ఉతకడంతో పాటు పార్కులోనే తాళ్ళు కట్టి దుస్తులు ఆరేస్తున్నారు. వాటిని తప్పించుకొని వాకింగ్ చేయడం ఎంతో ఇబ్బందిగా ఉంటోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి ఈ పార్కును కేవలం తాము వినియోగించేలా తగు చర్యలు తీసుకోవాలని వాకర్లు కోరుతున్నారు.

5 నుంచి జాతీయ రోలర్ స్కేటింగ్ టోర్నీ

» ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హరేంధిరప్రసాద్



జాతీయ రోలర్ స్కేటింగ్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ హరింధర ప్రసాద్, పాల్గొన్న డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు

విశాఖపట్నం, స్పోర్ట్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో డిసెంబరు 5 నుంచి జరగనున్న 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ టోర్నీ జరగనుంది. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పరిశీలించారు. ఆదివారం వుడా పార్కులోని స్కేటింగ్ రింక్‌ల ఎరీనాలో పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి భగీరథ్‌లో పలు అంశాలపై చర్చించారు. టోర్నీకి సంబంధించి వుడా పార్కు రింక్‌లలో స్పీడ్, రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ, స్కేట్ బోర్డు, ఫ్రీ స్టైల్, ఇన్‌లైన్ ఫ్రీ స్టైల్, స్కూటర్ ఈవెంట్లు జరుగుతాయని, అలాగే శివాజీ పార్కు రింక్‌లో ఆర్టిస్టిక్స్, బోయపాలెంలో స్పీడ్ రోడ్డు రేస్, కైలాసగిరిలో డౌన్ హిల్స్ ఈవెంట్లలో పోటీలుంటాయని కలెక్టర్‌కు భగీరథ్ వివరించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం



ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నకుమార్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కంచరపాలెం,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఐదు దశాబ్దాల క్రితం (1975-1979) చదువుకున్న అన్నీ బ్రాంచిలకు చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. విద్యార్థులంతా కళాశాలలో తాము చదువుకున్న తరగతి గదులు, వసతి గృహాలు, ల్యాబ్‌లు, లైబ్రరీలను సందర్శించి అలనాటి తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీరంతా గతంలో కళాశాలకు అవసరమైన సెమినార్ హాల్‌లు నిర్మాణం చేశారు. ప్రస్తుతం సమావేశాలు, వేడుకలు నిర్వహించుకోవడానికి ఓపెన్ డయాస్‌ను నిర్మించి కళాశాలకు అందజేశారు.దేశవిదేశాల్లో స్థిరపడిన సుమారు 80 మంది విద్యార్థులు హాజరై తమ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం కో-ఆర్డినేటర్ కేఎన్‌ఎస్ ప్రకాశరావు విద్యార్థులను సమన్వయం చేస్తూ విద్య నేర్చుకున్న కళాశాల గొప్పతనాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నకుమార్‌ను పూర్వ విద్యార్థులంతా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్వీ రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెందుర్తి రైల్వే స్టేషన్‌లో డీఆర్‌ఎం ఆకస్మిక తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్‌ఎం లలిత్ బోహ్రా

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తి రైల్వే స్టేషన్‌లో డీఆర్‌ఎం లలిత్ బోహ్రా ఆదివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్లాట్‌ఫామ్‌లు, టికెట్ బుకింగ్ కార్యాలయం, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలలో పర్యటించి ప్రయాణికుల మౌలిక సదుపాయాల నిర్వహణతోపాటు భద్రత, పరిశుభ్రతకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన సమస్యలపై సమీక్షించారు. అలాగే స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి లోపాలు, సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

వైసీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

అక్కయ్యపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు సూచనలు మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బాణాల తురుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాసనగర్‌లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వైసీపీ 44 వార్డు అధ్యక్షుడు హబీబ్, నేతలు బ్యాంకు శివ, మహదాన్యం గోపి, బాద శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యలో పాఠ్యాంశంగా రాజ్యాంగాన్ని చేర్చాలి : కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ శీలం, పాల్గొన్న సొసైటీ ప్రధాన కార్యదర్శి జేవీ ప్రభాకర్ తదితరులు

సీతమ్మధార, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక విద్యలోనే పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం అన్నారు. పాఠశాల స్థాయిలో రాజ్యాంగం ఒక పాఠంగా చేర్చాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని, ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు జేడీ శీలం తెలిపారు. రామాటాకీస్ రోడ్డులో గల అంబేడ్కర్ భవన్‌లో అంబేడ్కర్ మెమోరియాల్ సొసైటీ ఆధ్వర్యంలో 'భారత దేశ రాజకాయాలు-రాజ్యాంగ నైతికత, అంబేడ్కర్ ఆలోచనలు' అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన జేడీ శీలం మాట్లాడుతూ యువత ప్రధానంగా రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకొని దేశంలో జరుగుతున్న పరిణామాల పట్ల వాస్తవాలను గ్రహించాలన్నారు. ప్రస్తుతం ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు ఈ రాజ్యాంగం మతానికి వ్యతిరేకమైనది అనే దురభిప్రాయాన్ని కలిగిస్తూ అబద్దాలు ప్రచారం చేస్తున్నాయంటూ ఆరోపించారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

కేఎన్‌ఆర్ సంస్థ సేవలు అభినందనీయం

- మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ

అల్లిపురం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 32వ వార్డు పరిధిలోని నేరెళ్ల కోనేరు వద్ద కేఎన్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో పది వేల మంది పేదలకు దుస్తులు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు ఆదివారం పంపిణీ చేశారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై పేదలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ నాగరాజు కేఎస్‌ఆర్ ట్రస్ట్ ద్వారా పేదలను ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కందుల బద్రీనాథ్, కేధార్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర కళాకారుల చిత్రమే 'ఎవడి సినిమాకి వాడే హీరో'



చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పైడా కృష్ణప్రసాద్

డాబాగార్డెన్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర కళాకారులు ప్రధానంగా నటించిన చిత్రం 'ఎవడి సినిమాకి వాడే హీరో' అని ఆ చిత్ర దర్శకుడు పీఏ భాస్కరరావు అన్నారు. ఆదివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ చిత్రం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కళాకారులకు ఈ చిత్రంలో పూర్తిగా అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. దర్శకుడు దుగ్గివలస దివాకర్ మాట్లాడుతూ కళాకారులంతా చిత్రంలో బాగా నటించారని, గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. సామాజికవేత్త సన్ మూర్తి మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు విశాఖ అన్నారు. చిత్ర దర్శకుడు పీఏ భాస్కరరావు మాట్లాడుతూ విశాఖ రత్న క్రియేషన్స్ పతాకంపై పడాల నాగమణి నిర్మించిన ఈ సినిమాను డిసెంబరు 13న విడుదల చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నటీ నటులు మల్లికా, జానీ మాస్టర్, బుజ్జి, వీరేశ్, సత్యావాడ శ్రీకాంత్, సనార వంశీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసానగర్‌లో వైసీపీ రచ్చబండ

అక్కయ్యపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు సూచనల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి బానాల తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాసానగర్‌లో ఆదివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణతో పాటు స్థానికుల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో 44వ వార్డు వైసీపీ అధ్యక్షుడు హబీబ్, బ్యాంకు శివ, గోపీ, బాద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'సిరివెన్నెల' మానవీయ దార్శనికుడు



సమావేశంలో పాల్గొన్న అతిథులు, నిర్వాహకులు

సీతంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి గొప్ప మానవీయ దార్శనికుడని సినీ గేయ రచయిత, సిత్తరాల సిరపుడు ఫేమ్ బల్లా విజయ్‌కుమార్ అన్నారు. ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణ విద్యా మందిర్‌లో విశాఖ సాహితీ, కళా వేదిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సీతారామశాస్త్రి నాలుగో వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర్కంతో కూడిన తాత్వికత సిరివెన్నెల సొంతమని, ఆయన రాసిన ప్రతి పాటలోనూ మానవీయ కోణం ఉంటుందన్నారు. సిరివెన్నెల గురువు వై. సత్యారావు మాస్టార్ మాట్లాడుతూ సీతారామశాస్త్రి చిన్నతనం నుంచే మహా జ్ఞానం కలవాడని, ఏ విషయాన్ని అయినా ఒక్కసారి విన్నా, చదివినా వెంటనే గ్రహించేసేవాడని చెప్పారు. విశాఖ సాహితీ సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిరివెన్నెల సోదరుడు వెంకటరమాశాస్త్రి, కళా వేదిక అధ్యక్షుడు నండూరి రామకృష్ణ, ఆర్‌ఎస్‌ఎస్ మహా నగర సంఘం చాలాక్ వీవీ నారాయణరావు, విశాఖ సాహితీ కార్యదర్శి శంకర్ నీలు భాగవతుల, కళావేదిక కార్యదర్శి డాక్టర్ బి.రజనీ,, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆధ్యాత్మిక ప్రసంగం



ప్రసంగిస్తున్న డాక్టర్ వెంకటిరామనరసింహం

సీతంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ద్వారకానగర్‌లోని పౌర గ్రంథాలయంలో విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రసంగం ప్రేక్షకులను అలరించింది. ఆధ్యాత్మికవేత్త, వైద్య నిపుణులు డాక్టర్ వెంకటి రామ నరసింహం ఆత్మ పరమాత్మ అంశంపై ప్రసంగించారు. అనంతరం గాన విద్వాంసురాలు శారదా సుబ్రహ్మణ్యంను నిర్వాహకులు ఘనంగా సత్కరించించారు. కార్యక్రమంలో విశాఖ రసజ్ఞ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డా.గండికోట రఘురామారావు, జీవీఆర్‌ఎం గోపాల్, డా. శివశంకర్, హరేకృష్ణ ఉద్యమ సెగ అధ్యక్షుడుడా.నిష్కన్నన భక్తదాసపాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అప్పన్న సేవలు

సింహాచలం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానంలో జరిగే అన్ని రకాల సేవలు ఇకపై ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని ఈఓ ఎన్. సుజాత తెలిపారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దేవస్థానం పరిధిలో వసతుల సమాచారం, దర్శన వేళలు, ఆర్జిత సేవల వివరాలు, టికెట్ల లభ్యత, బుకింగ్, ప్రసాదాల టోకెన్ల విక్రయాలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచారు. దీనివల్ల భక్తులకు సమయం ఆదా కావడంతో పాటు కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ సాధ్యపడనుంది. దర్శనాల టికెట్లను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక మార్గం ద్వారా ప్రవేశం కల్పించనున్నారు. ఆన్‌లైన్ టికెట్లను www.aptempls.ap.gov.in. అనే వెబ్‌సైట్ ద్వారా లేదా 'మన మిత్ర' వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా పొందవచ్చు. అలాగే ఆర్జిత సేవలు, అన్నప్రసాద విరాళాలు, శాశ్వత పూజలు, గో సంరక్షణ, తదితర పథకాలకు విరాళాలను క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు యూపీఐ ద్వారా కూడా చెల్లించవచ్చు,

కనక మహాలక్ష్మి దేవాలయం సేవలు కూడా..

మహారాణిపేట : వన్‌టౌన్‌లో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా దర్శనాలు, అభిషేకాలు, ప్రసాదాలు, తదితర సేవలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచినట్టు దేవస్థానం అధికారులు తెలిపారు. ముఖ్యంగా మార్గశిర మాసోత్సవాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ఈ ఏర్పాట్లు చేశామన్నారు. దర్శనాలు, అభిషేకాలు, ఇతర అన్ని రకాల సేవలు ఆన్‌లైన్ ద్వారా లభిస్తాయని చెప్పారు.

భయ పెడుతున్న స్క్రబ్ టైఫస్

... 3వ పేజీ తరువాయి

పనిచేసేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లలో పాతబడిన బొంతలు, దుప్పట్లు, పరుపులు శుభ్రపరుచుకోవాలి. ఎప్పటికప్పుడు ఎండలో పెట్టాలి. జ్వరం తగ్గకపోయినా, శరీరంపై నల్లని మచ్చలు వచ్చినా స్క్రబ్ టైఫస్ ఎలీషా పరీక్ష చేయించుకోవాలి. వ్యాధి సోకిన వారికి యాంటీ బయోటిక్స్ ఇస్తారు. చికిత్స ప్రారంభించిన ఐదు నుంచి వారం రోజుల్లో తగ్గుతుంది. మాత్రలు ఇచ్చిన రెండురోజుల్లోనే తీవ్రత తగ్గుతుంది. మొత్తం కోర్సును తీసుకోవాల్సి ఉంటుంది.

అప్రమత్తత అవసరం



స్క్రబ్ టైఫస్ ప్రాణాంత కంకాదు. నిర్లక్ష్యం చేయకూడదు. జ్వరం తగ్గకపోయినా, ఒక్కోసారి 104 డిగ్రీల జ్వరం, ఒంటిపై నల్లని మచ్చలు, అలసట వస్తే వెంటనే స్క్రబ్ టైఫస్ ఎలీషా పరీక్ష నిర్వహించాలి. వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి. అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యంచేస్తే శ్వాసకోశ వ్యాధి, కిడ్నీ ఫెయిల్ కావడం, లివర్ ఫంక్షన్, కొన్ని అవయవాలు దెబ్బతింటాయి. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని, చికిత్స తీసుకోవాలి.

- డాక్టర్ కె.రాంబాబు,
డైరెక్టర్, విమ్స్



సమావేశంలో మాట్లాడుతున్న బొత్స, పక్కన ఎమ్మెల్సీ రవిబాబు

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం

శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బీచ్‌రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ ఆరంభంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులుపడ్డారని, తర్వాత ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడి తగ్గిపోయిందన్నారు. ఇప్పుడు పండిన పంటను విక్రయించే వీలు, గిట్టుబాటుధర లేక విలవిల్లాడుతున్నారన్నారు. వైసీపీ హయాంలో మార్కెఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి గిట్టుబాటుధర కల్పిస్తే, కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. మొక్కజొన్న, చెరకు అధికంగా పండే ఉత్తరాంధ్రలో గిట్టుబాటు ధర తగ్గించారని విమర్శించారు. దీనిపై ప్రశ్నిస్తే రాజకీయం చేస్తున్నారని ఎదురుదాడి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబుకు భూములను ప్రైవేటుకు కేటాయించి ఎంతరాబట్టుకోవాలనే ధ్యాసేనని, వ్యవసాయశాఖ మంత్రి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్‌ఎస్టేట్ సంస్థలకు భూములు కట్టబెడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితులను పరిశీలిస్తున్నామని, త్వరలో కేజీహెచ్‌కు వెళతామన్నారు. గుడ్‌గవర్నెన్స్ అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని, ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా లంచం ఇవ్వనిదే పనిజరగడంలేదన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు 2019 వరకు భూసేకరణ కూడా చేయలేదని, వైసీపీ పనులు ప్రారంభించిందన్నారు. గూగుల్‌డేటా సెంటర్‌ను విజయవాడలో ఎందుకు ఏర్పాటుచేయలేదని బొత్స ప్రశ్నించారు. లూలూ పనికిమాలినసంస్థ అని పేర్కొన్న బొత్స..ఆ సంస్థకు ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు, కేటాయించిన భూమి విలువ ఎంత? వారి పెట్టుబడి ఎంత? చెప్పాలని డిమాండ్ చేశారు. తాము ఇనార్బిట్‌మాల్‌కు ఎంత రాయితీలు ఇచ్చామో... పెట్టుబడి ఎంతో పోల్చుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలలను పీపీపీకి ఇవ్వడంపై ప్రజల్లో ఏస్థాయి వ్యతిరేకత ఉందో కోటిసంతకాల సేకరణలో తెలుస్తుందన్నారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతుల అభిప్రాయం కొన్నాళ్లు ఆగితే చెబుతారని బొత్స అన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీకి ప్రతిపక్షనాయకుడిని ఆహ్వానించకపోవడం దారుణమన్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకేరాజు, ఎమ్మెల్సీ రవిబాబు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

» బాలుర విభాగంలో విశాఖ జట్టుకు ప్రథమ స్థానం
» బాలికల విభాగంలో ద్వితీయ స్థానం



ప్రథమ స్థానంలో నిలిచిన విశాఖ బాలుర జట్టుతో డీఈవో అప్పారావునాయుడు

లంకెలపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పరవాడ మండలం లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్- 14 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీలు రసవత్తరంగా సాగాయి. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి బాలుర, బాలికల విభాగంలో 26 జట్లు పాల్గొన్నాయి. లీగ్ దశ నుంచి 8 జట్లు చొప్పున ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. ఉత్కంఠభరితంగా సాగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో నాలుగు జట్లు చొప్పున సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించి ఫైనల్స్‌లో తలపడ్డాయి. బాలుర విభాగం ఫైనల్స్‌లో విశాఖపట్నం, చిత్తూరు జిల్లా జట్ల మధ్య హోరాహోరిగా సాగిన పోరులో విశాఖపట్నం జట్టు విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో చిత్తూరు నిలిచింది. గుంటూరు జిల్లా జట్టుకు తృతీయ స్థానం దక్కింది. అలాగే బాలికల విభాగంలో ఫైనల్స్‌కు చేరిన చిత్తూరు, విశాఖ పట్నం జట్ల మధ్య జరిగిన పోటీలో చిత్తూరు జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, విశాఖపట్నం జట్టుకు ద్వితీయ స్థానం దక్కింది. తృతీయ స్థానంలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్‌లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, మొల్లి ముత్యాలనాయుడు, డిప్యూటీ డీఈవో ఎం.అప్పారావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కేఎం నాయుడు, హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి ఎంపీ నాగేశ్వరరావు, పీడీలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు

ఆటోనగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 70 వార్డు శ్రీనివాస నగర్ రోడ్ నెంబరు 7లో విద్యుత్ షాక్‌కు గురై బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ఆకాశ్‌కుమార్ (12)అనే బాలుడు గాలిపటం ఎగుర వేస్తుండగా హైటెన్షన్ వైరుకు గాలిపటం చిక్కుకుంది. దానిని తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. తీవ్రంగా కాలిపోయిన బాలుడికి దుప్పటి చుట్టి, చుట్టపక్కల వారి సహాయంతో గాజువాకలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేసిన తరువాత ఉన్నత వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు.ఈ ఘటనతో చుట్టు పక్కన ఇళ్లలో ఉన్న ఫ్రిజ్‌లు, టీవీలు, ఏసీలు, ఫ్యాన్లు, విద్యుత్ మీటర్లు తదితర సామగ్రి కాలిపోయాయి. పెద్ద శబ్దం వచ్చి పొగ వ్యాపించడంతో ఇళ్లల్లో ఉన్న వారందరూ బయటకు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న ఏడీఈ అవబాల పార్థసారధి, ఏఈ జ్యోతి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనంతరం మరమ్మతులు చేపట్టారు. పూర్తిస్థాయి నష్టం అధికారులు తేల్చాల్సి ఉంది.

రుషికొండ, భీమిలి బీచ్‌లు కిటకిట



పర్యాటకులతో సందడిగా కనిపిస్తున్న రుషికొండ బీచ్

సాగర్‌నగర్/భీమునిపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లు సందర్శకులతో ఆదివారం కిటకిటలాడాయి. బంగాళాఖాతంలో తుఫాన్ నేపథ్యంలో వాతావరణం అనుకూలంగా లేనప్పటికీ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు నగరంలోని ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చల్లని వాతావరణం, ఎగసి పడుతున్న అలలను వీక్షించి, బీచ్‌లో ఉల్లాసంగా గడిపారు. కొందరు సముద్రం స్నానాలు చేయగా, మరికొందరు ఇసుక తిన్నెల్లో ఆటలు ఆడారు. లైఫ్‌గార్డులు సముద్ర స్నానాలు చేస్తున్న వారిని ప్రమాదాలకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ కనిపించారు. కాగా సందర్శకుల తాకిడి వల్ల బీచ్ రోడ్డులో రద్దీ ఏర్పడింది. పలు చోట్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

ఉత్సాహంగా వైజాగ్ మారథాన్



కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, నిర్వాహక ప్రతినిధులు

- ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ నిర్వహణ
- పాల్గొన్న నేవీ ఉద్యోగులు, యువతీయువకులు
- రన్‌లో విజేతలకు బహుమతుల ప్రదానం

బీచ్‌రోడ్డు, నవంబర్ 30, (ఆంధ్రజ్యోతి) : విశాఖ సముద్ర తీరంలో ఆదివారం వైజాగ్ మార థాన్ ఉత్సాహంగా సాగింది. ఈ మారథాన్‌లో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు, నేవీ ఉద్యోగులు పాల్గొన్నారు. పార్కు హోటల్ కూడలి నుంచి సుమారు రుషికొండ వరకు ఈ రన్‌ను నిర్వహించారు. 22 కె రన్, 10 కె, 5 కె విభాగాల్లో ఈ మార థాన్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ క్రీడలతో ఒత్తిడికి దూరమై... మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం సొంతం అవుతాయన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులంతా ఆసక్తి ఉన్న క్రీడాంశంలో సాధన చేయాలని సూచించారు. వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిశోర్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లతో విధి నిర్వహణలో అన్‌ఫిట్... తద్వారా ఆర్థిక, సామాజిక స్థితిగతులు అనూహ్యమైన మార్పు అధిగమించేందుకు వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. అనంతరం చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఆటపాటలతో అలరించారు. ప్రతిభ కనబరచిన వారికి నిర్వాహకులు అవార్డులు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


యువత ఉత్సాహం



మారథాన్‌లో పాల్గొన్న నేవీ ఉద్యోగులు, నగర యువత


సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు

సీఎం సహాయనిధి పేదలకు వరం

- పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సుజాతనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో 14 మంది లబ్ధిదారులకు రూ.11.8 లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లకు 'మాటా' ఆహ్వానం

'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్(మాటా)' ఆధ్వర్యంలో అమెరికా పెన్సిల్వేనియాలో 2026 సంవత్సరం జూన్‌లో నిర్వహించనున్న మాటా 2 కన్వెన్షన్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే పంచకర్లకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'మాటా' ప్రతినిధి బాబా సాన్నిడయాన పంచకర్లకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

మంచిగా నడుచుకోండి: సీఐ గొలగాని


రౌడీషీటర్లతో మాట్లాడుతున్న సీఐ గొలగాని అప్పారావు

మల్కాపురం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మంచిగా నడుచుకోకపోతే ఊరుకునేది లేదని రౌడీషీటర్లకు మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు హెచ్చరించారు. మల్కాపురం స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లందరికీ ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లలో కొంత మంది గొడవలకు పాల్పడుతున్నారని, వారిలో ఎవరైనా తమ చేతికి చిక్కితే కేసులు తప్పవని పేర్కొన్నారు. కొంత కాలం ఎటువంటి గొడవలకు వెళ్లకుండా ఉంటే రౌడీషీటు తీసేస్తామని, లేకుంటే ఆ షీటు అలాగే ఉంటుందని వెల్లడించారు. ప్రతి రౌడీషీటర్‌పై నిఘా ఉంటుందని, వారి నిఘా నుంచి ఎవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు.

బెహరా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

గోపాలపట్నం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక బెహరా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యాభ్యాసం చేసి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. యువత అన్ని రంగాల్లో తమ ప్రతిభను చూపిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం బెహరా భాస్కరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్వయం ఉపాధికి ఆర్థికంగా సహకరించాలి'

పెదగంట్యాడ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి సాధనకు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని డీసీసీబీ చైర్మన్ కోనతాతారావును కన్యకాపరమేశ్వరి పంచాయతన దేవాలయ ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ సందర్భాంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరి ఆలయం అభివృద్ధికి సీఎస్‌ఆర్ మంజూరు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. అనంతరం తాతారావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వీధి దీపాలు వెలగక ఇబ్బందులు

వేపగుంట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 94వ వార్డులో నాయుడుతోట, వేపగుంట కొండవాలు ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా నాయుడుతోట నుంచి బంటాకాలనీ వెళ్లే రహదారిలో ఉన్న వీధి దీపాలు చాలా వరకు వెలగడం లేదు. ఆయా ప్రాంతాల్లో ఈ మధ్యన ఎన్‌సీసీ పైపులైన్ పనులు చేపట్టారు. దీంతో అనేక కనెక్షన్లు తెంపినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటికరాణంగా వెంకటసాయినగర్ కాలనీ, కొండపైన భాగం, బంటాకాలనీ మార్గంలోను కొన్ని దీపాలు వెలగడం లేదు. అదే విధంగా వేపగుంట ముత్యమాంబ కాలనీ కొండపైన కూడా కొన్ని వీధి దీపాలు వెలగడంలేదు. సంబంధిత అధికారలు తక్షణమే స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం' నిర్వహణ

పెదగంట్యాడ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పుస్తకాలు చదవడం ద్వారానే విద్యావికాసం కలుగుతుందని పెదగంట్యాడ శాఖా శాఖా గ్రంథాలయాధికారి పీ వీ రమణ అన్నారు. పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన 'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తరగతి పాఠ్యాంశాలతో పాటు విజ్ఞానం, కలిగించే పుస్తకాలు చదవడం ద్వారా మనోవికాసం కలుగుతుందన్నారు. వ్యాకరణం, చందస్సులకు సంబంధిచిన పుస్తకాలు చదవడం ద్వారా తెలుగుభాష గొప్పదనం తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలవురు విద్యార్థులు పల్గొన్నారు.

నిరుపయోగంగా మార్కెట్ యార్డు

- చిరు వర్తకులను యార్డుకు తరలించాలని విన్నపం
- అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం శూన్యం


ఖాళీగా ఉన్న మార్కెట్‌యార్డు

కూర్మన్నపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 86, 87 వార్డుల్లో ప్రజల సౌకర్యం కోసం 2014లో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వడ్లపూడి ఈ సేవా సెంటర్ వద్ద లక్షలాది రూపాయలతో 61 షాపులతో మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టారు. ఆ తరువాత వాటిని 61 మంది స్థానిక చిరు వర్తకులకు, రైతులకు కేటాయించారు. కొద్ది రోజులు మాత్రమే ఆ మార్కెట్‌కు రైతులు వచ్చి తమ వ్యాపారాలను కొనసాగించారు. కాలక్రమేణ ఆ షాపులను ఖాళీ చేసి, రోడ్లమీదకు చవి, ఎక్కువ ఆశీలు చెల్లిస్తూ, అక్కడ షాపులను ఖాళీ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ కేవలం 6 షాపులలో మాత్రమే చేపలు మార్కెట్ నడుపుతున్నారు. మిగితా షాపులన్నీ ఖాళీగానే ఉన్నాయి. మార్కెట్ యార్డు లేక పోవడంతో సంతలు, గాజువాక రైతు బజారుకు వెళ్లి కూరగాయలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానిక కాలనీల మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు భూగర్భ విద్యుత్‌కు తవ్విన గోతులు, చిరు దుకాలణాలు. వీటి వల్ల ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్ల మీద ఉన్న చిరు దుకాణాలను మార్కెట్ యార్డుకు తరలించాలని కోరుతున్నారు.

జీవీఎంసీ ఆదాయానికి గండి..

పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల్లో రహదారుల పక్కనున్న స్థలాలను కొంత మంది ఆక్రమదారులు ఆక్రమించి చిన్న బడ్డీ దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. వాటి నుంచి నెలకు రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు అద్దెలు వసూలు చేస్తూ, పైసా కూడా జీవీఎంసీకి చెల్లించుకుండా వారి జేబులను నింపుకుంటున్నారు. వీటిపై పలు ఫిర్యాదులు జోనల్ అధికారులకు ఫిర్యాదులు అందడంతో ఇటీవల రహదారులపై ఉన్న దుకాణాలను తొలగించారు. అయినా కొన్ని చోట్ల రహదారులపై యథావిధిగా షాపులు వెలుస్తున్నాయి. రహదారులపై ఉన్న చిరు వర్తకులను మార్కెట్ యార్డుకు తరలించి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కూర్మన్నపాలెం,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డు ఉమా మార్కెండేయశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కల్యాణంలో భాగంగా సప్తపదులు, జీలకర్ర-బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ

కూర్మన్నపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87 వార్డు కణితి కాళింగుల వీధిలో ఆదివారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. స్వామివారికి సిందూరం, తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. బూరెలు, గారెల దండలు వేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మురుగు పరుగు

పెందుర్తి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని సరిపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు రహదారిపైనే నిలిచిపోతోంది. ఈ మురుగు వల్ల దోమలు ప్రబలి, అనేక వ్యాధులు సోకే అవకాశం ఉన్నదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బంది వెంటనే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సినిమా గైడ్

- ఆంధ్రా కింగ్ తాలూకా : శరత్, మెలోడీ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం).
- ప్రేమంటే : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- 12ఏ రైల్వే కాలని : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ).
- కాంత :
- రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు : జగదాంబ
- శిశు / రాజు వెడ్స్ రాంబాయి : శారదా
- పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ : రమాదేవి
- ది గర్ల్ ఫ్రండ్ : శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 45, వంకాయలు (తెలుపు) 44, వంకాయలు (నలుపు) 64 , బెండకాయలు 52, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 48, బీరకాయలు 44, ఆనపకాయ 24,కాలీఫ్లవర్ 34, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 32, బంగాళ దుంపలు 18,అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 46, ముల్లంగి 30,ఙారి, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 56, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 50, కీరదోస 22, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద 50, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 54, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 70, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్ర పెండలం 20, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	615
విజయనగరం	619
శ్రీకాకుళం	619

చికెన్ ధరలు — బ్యాగ్

రైతు ధర	108
లైవ్ ధర	128
విత్ స్కిన్	226
స్కిన్‌లెస్	236

పార్కింగ్ సమస్య పరిష్కరించాలని వినతి

సింధియా, నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ప్రారంభించిన డాక్‌యార్డు వంతెన మీద ఇరువైపులా భారీ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల రాకపోకల్లో ఎదురవుతున్న సమస్యలపై తూర్పు నేవల్ కమాండ్ యూనియన్ (ఎన్‌సీయూ) ప్రతినిధులు ట్రాఫిక్ ఏడీసీపీ ప్రవీణ్‌కుమార్‌కు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఏడీసీపీ ట్రాఫిక్ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకుని వెళ్లగా సంబంధిత అధికారులు, పోర్టు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బస్టాప్‌ను ఏర్పాటు చేయరూ!

- స్థానిక ప్రజల విన్నపం

గాజువాక, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో బస్టాప్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గాజువాక వంద అడుగుల రోడ్డులో ఉన్న జోనల్ కార్యాలయం, తహశీల్దార్‌కార్యాలయం, ప్రభుత్వ ఆస్పత్రి, కోర్టులు, పోలీస్‌స్టేషన్ తదితర కార్యాలయాలకు అందుబాటులో బస్టాపులు లేకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి కార్యాలయాలకు పనిమీద వచ్చినవారు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీనగర్‌జంక్షన్, చినగంట్యాడ జంక్షన్‌లలో బస్సు దిగి చాలా దూరం నడిచి కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వంద డుగుల రోడ్డులో బస్టాపును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

'మహాధర్నాను జయప్రదం చేయండి'

గాజువాక, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం పార్కువద్ద సోమవారం చేపట్టనున్న ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు గొలగాని అప్పారావు ప్రకటన ద్వారా కోరారు. ఏళ్ల గడుస్తున్నా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ప్రభుత్వంలో కదలిక రావాలంటే కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.

గురజాడకు నివాళి

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తన రచనలతో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతం చేసిన ఘనత మహాకవి గురజాడ అప్పారావుకే దక్కుతుందని ఐద్వా జిల్లా కార్యదర్శి వై సత్యవతి అన్నారు. ఐద్వా గాజువాక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గురజావ వర్ధంతి సభలో ఆమె గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం న్యాయవాది మల్లిక మాట్లాడుతూ కన్యాశుల్కం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ వంటి రచనలతో మహిళల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు.

చీకటిమయంగా బీసీ రోడ్డు


చీకటిగా ఉన్న బీసీ రోడ్డు

పెదగంట్యాడ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గాజువాక కాకతీయ జంక్షన్ నుంచి పెదగంట్యాడ జంక్షన్ వరకు బీసీ రోడ్డు చీకటి మయంగా మారుతోంది. ఈ రోడ్డులో ఉన్న లైట్లు వెలగకపోవడంతో రాత్రి అయ్యేసరికి ఈ రోడ్డులో వెళ్లాలంటే భయంగా ఉంటోంది. గాజువాక నుంచి పెదగంట్యాడ నిర్వాసిత కాలనీలు, గంగవరం నిర్వాసిత కాలనీ, దయాళ్, వెంకన్నపాలెం, యాతపాలెం కొత్తదిబ్బపాలెం, పెదగంట్యాడ పారిశ్రామిక వాడ, ప్రాంతాల్లో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటోంది. షిఫ్టుల సమయంలో అయితే రోడ్డు మరింత రద్దీగా మారుతోంది. రోడ్డుకు ఒక వైపున అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్స్ వేసేందుకు తవ్వేశారు. రాత్రి అయ్యే సరికి రోడ్డు చీకటిగా ఉండడం, వాహనాల రాకపోకలతో రద్దీ పెరగడం వల్ల ఈ రోడ్డు నుంచి రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలలుగా ఇదే పరిస్థితిలో ఉంది. ఈ రోడ్డులో ఉన్న లైట్లు పదిశాతం కూడా వెలగడం లేదు. జీవీఎంసీ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రయాణించే ఈ రోడ్డులోని లైట్లు పరిస్థితిని గుర్తించడం లేదు. జీవీఎంసీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సింహాచలం వరకు డబుల్ డెక్కర్!

- ట్రయల్‌రన్ వేసిన అధికారులు
- ఆక్యుపెన్సీ పెంచడమే ధ్యేయం


బీచ్‌రోడ్డులో డబుల్ డెక్కర్ బస్సు

సాగర్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పర్యాటకాభివృద్ధిసంస్థ, జీవీఎంసీ స్మార్ట్‌సిటీ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎలక్ట్రిక్ డబుల్‌డెక్కర్ బస్సు ఆదాయం పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆదివారం ఆర్కేబీచ్ నుంచి విశాఖవేలి రోడ్డు పైనుంచి జాతీయరహదారి చేరుకుని, హనుమంతువాక మీదుగా సింహాచలం వరకు ట్రయల్ రన్ వేశారు. దీనివల్ల ఆక్యుపెన్సీ రేటు పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ బస్సు ఆర్కేబీచ్ నుంచి బీచ్‌రోడ్డులో పలు పర్యాటక ప్రాంతాలను కవర్ చేస్తూ తొట్లకొండవరకు నడుస్తోంది. దీనివల్ల తగినంత ఆదాయం సమకూరడం లేదు. దీంతో బస్సును సింహాచలం వరకు పొడిగిస్తే ఆక్యుపెన్సీ పెరిగి, ఆదాయం లభించడమే కాకుండా పర్యాటకులు మరింతగా ఆకర్షితులవుతారనే ఆలోచనలో అధికారులు ఉన్నట్టు సమాచారం.

4 నుంచి ప్రకృతి పంటల మేళా

ఎంవీపీ కాలనీ/ మద్దిలపాలెం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో డిసెంబరు 4 నుంచి 7వ తేదీ వరకూ ప్రకృతి పంటల మేళా నిర్వహించనున్నట్టు భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి తెలిపారు. నగరంలోని శివాజీపార్కులో మిద్దె తోటల ప్రకృతి రైతుల వనమాలి, సిటీజీ గ్రూప్‌ల నిర్వాహకుల ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. ఇందులో ఆర్గానిక్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధంగా పండే వాటిని భుజించాలని కోరారు. కార్యక్రమంలో గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు అట్ల సుబ్రహ్మణ్య వర్మ, ప్రకృతి రైతు రిషీ, గ్రీన్ క్లైమెట్, వనమాలి, సీటీజీ, వైజాగ్ గార్డెనర్స్ సొసైటీ ప్రతినిధులు, అరవల అరుణ, మళ్ల సరిత, నాదెళ్ల జ్యోతి, జేవీ రత్నం, సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో వర్షం

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాన్ ప్రభావంతో ఆదివారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కురిశాయి. సాయంత్రమయ్యే సరికి ఆకాశం మేఘావృతం కావడంతో చలి ప్రభావం తగ్గింది. రాత్రి 9 గంటల నుంచి చినుకులు ప్రారంభమయ్యాయి. ఆర్‌అండ్‌బి కూడలి, తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది.


ఆర్‌అండ్‌బి జంక్షన్ వద్ద వర్షం పడుతున్న దృశ్యం


ఆర్‌కే బీచ్‌లో సందర్శకుల కోలాహలం

సందర్శకులతో కిటకిటలాడిన బీచ్

విశాఖపట్నం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్కేబీచ్ పరిసరప్రాంతాలు ఆదివారం సందర్శకులతో కిటకిటలాడాయి. కార్తీకమాసం ముగిసినప్పటికీ పిక్నిక్‌లు కొనసాగుతుండడంతో నగరంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సందర్శకులు భారీగా బీచ్‌కు తరలివచ్చారు. అనేక పాఠశాలలు కూడా పిక్నిక్‌పేరుతో విద్యార్థులను ఆర్కేబీచ్‌కు తీసుకువచ్చాయి. దీంతో ఆర్కేబీచ్, కురుసుర మ్యూజియం, టీయూ142 మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కు వంటి ప్రాంతాలు సందర్శకులతో రద్దీగా కనిపించాయి. సముద్రం అలలు బీచ్‌రోడ్డుని ఆనుకుని ఉన్నపార్కులు, పార్కింగ్‌స్థలాల రక్షణగోడలను తాకాయి. ముందుకువచ్చిన సముద్రాన్ని చూసేందుకు సందర్శకులు ఉత్సాహం చూపడంతో లైఫ్‌గార్డులు, పోలీసులు వారిని ఒడ్డుకు పంపించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.